


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11  సంచిక :161  పేజీలు : 12  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : విశాఖపట్నం  శనివారం 15 ఫిబ్రవరి 2025  వెల : 5/-రూ॥

VOLUME :11  ISSUE :161  PAGES : 12  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : VISAKHAPATNAM  SAT 15 FEBRUARY 2025  PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole  Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

### వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్

- గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్
- తీవ్రంగా ఖండిస్తున్నట్టు ట్వీట్ చేసిన జగన్
- అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారంటూ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు. తీవ్ర అధికార దుర్వినియో గానికి పాల్పడుతూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. "మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అ త్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను

వివరాలు 2లో..

## స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు

### అమరావతిలో టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం

### ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చ

### నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న టీడీపీ నేతలతో అమరావతిలో సమావేశం అయ్యారు. నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, అశోక్ బాబు, కేఎస్ జవహర్ లతో సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, టీడీపీ కార్యకర్తల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వ్యాఖ్యానించారు. ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెదుకుతున్నారని విమర్శించారు. అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం అని వివరించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారని, నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. దాడులు, విధ్వంసాలు, హత్యలు అటవిక పాలనలోనే జరుగుతాయని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యవాదులం అని, తాము చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తామని అన్నారు.






## ఎడిటర్ వ్యూ

# ఎగుమతులతో భారత్ చరిత్ర

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు.ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది.భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరగుతున్నాయని స్పష్టం చేశారు.విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు.'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది.ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018?2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి.2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

# వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

వంశీని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించామని... నేరం చేసిన ఎవరైనా తప్పించుకోలేని విధంగా టెక్నాలజీ ఉందని తెలిపారు. కేసు విచారణలో ఫోన్ కాల్స్, సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఏ కారు ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడకు వెళ్లింది? అనేది టెక్నాలజీ ద్వారా క్లియర్ గా తెలిసిపోతుందని అన్నారు. వంశీ కేసుపై టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని తెలిపారు. వల్లభనేని వంశీపై కస్టడీ పిటిషన్ ఫైల్ చేస్తామని... పోలీస్ కస్టడీకి తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ప్రస్తుతం వల్లభనేని వంశీ విజయవాడ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక విషయాలను పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వంశీ బెదిరించినట్టు తెలిపారు. వంశీకి చట్టాలపై గౌరవం లేదని పేర్కొన్నారు.

# టారిఫ్ ల విషయంలో తగ్గేదు

- మొదటి పేజీ తరువాయి

తక్కువలకు చోటులేదు' అని చెప్పారు. ఈ విషయంలో తగ్గేదేలేదని, మిత్ర దేశమే అయినప్పటికీ భారత్ కు ఈ విషయంలో మినహాయింపు ఇవ్వలేమని అన్నారు. విదేశాల నుంచి తాము చాలా ఎక్కువ పన్నులు ఎదుర్కొంటున్నామని ట్రంప్ వివరించారు. తన మొదటి టర్మ్ లో ఈ విషయంపై ఆయా దేశాలతో సంప్రదింపులు జరిపినా ఎలాంటి రాయితీ పొందలేకపోయామని ట్రంప్ గుర్తుచేశారు. దీంతో పరస్పర పన్నులు విధించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇకపై అమెరికాకు విదేశాల అధిక సుంకాల బాధ తప్పుతుందని చెప్పారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీకి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ రెసిప్రోకల్ టారిఫ్ ల ఫైలుపై సంతకం చేశారు. అమెరికా వస్తువులపై ఏ దేశమైనా ఎంత పన్ను విధిస్తుందో అంతే మొత్తంలో ఆయా దేశాలపై అమెరికా పన్ను విధిస్తుందని స్పష్టం చేశారు. అమెరికా ప్రజలకు సంబంధించినంత వరకు ఇది సరైన చర్యేనని సమర్థించుకున్నారు. యూరప్ దేశాలు, చైనా తమపై అత్యధిక పన్నులు విధిస్తున్నాయని ట్రంప్ చెప్పారు. చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నాయని, దీనిపై అమెరికా ఏమాత్రం సంతృప్తిగా లేదని వివరించారు. తాను అధికారంలోకి రాకముందు చైనాపై అమెరికా ఎలాంటి పన్ను విధించేది కాదని, తన మొదటి టర్మ్ లో చైనాపై పది శాతం పన్ను విధించానని ట్రంప్ గుర్తుచేశారు.

# రాకేష్ చౌదరి మృతిచెందడం నన్ను కలచి వేసింది

- మొదటి పేజీ తరువాయి

మృతి చెందడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిం దని తెలిపారు. "ఏనుగుల దాడిలో మరణించిన కందులవారిపల్లె డిప్యూటీ సర్పంచి రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఉండవల్లి నివాసంలో నన్ను కలిశారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతి చెందడం నన్ను కలచివేసింది. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరనిలోటు. పార్టీ పటిష్టత కోసం ఆయన ఎంతో కృషి చేశారు. రాకేష్ చౌదరి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చాను" అని లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫొటోలను కూడా పంచుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు... సమన్వయకర్తలను నియమించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

మార్చి 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో కూటమి పార్టీలు ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి.

ఎన్నికలకు ముందు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు.

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జనసేన సమన్వయర్తలు వీరే:

రాజమండ్రి - యర్నాగుల శ్రీనివాసరావు

కాకినాడ - తుమ్మల రామస్వామి

అమలాపురం - బండారు శ్రీనివాసరావు

నరసాపురం - చన్నమల్ల చంద్రశేఖర్

ఏలూరు - రెడ్డి అప్పలనాయుడు

మచిలీపట్నం - బండి రామకృష్ణ

విజయవాడ - అమ్మిశెట్టి వాసు

గుంటూరు - నయబ్ కమల్

నరసరావుపేట - వద్రాణం మార్కండేయ బాబు

# రేవంత్ కు విద్యారంగంపై అవగాహన లేదు

**పెన్ పవర్ డెస్క్:** అన్ని రంగాలను నాశనం చేసినట్టే విద్యారంగాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో ప్రవేశం కోసం ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారని... రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులయిందని అన్నారు. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో 30కి పైగా ప్రతిభ పాఠశాలలను నెలకొల్పారని... ఆ పాఠశాలల నుంచి ఎంతో మంది ఇంజినీర్లు, డాక్టర్లు వచ్చారని... రేవంత్ హయాంలో ఆ పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. మెడికల్ కాలేజీల్లో ఎస్సీ విద్యార్థుల ఫీజులను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని విమర్శించారు. గురుకులంలో చదివిన రజక కులానికి చెందిన నందిని బ్యాడ్మింటన్ లో నేషనల్ గేమ్స్ లో బంగారు పతకాన్ని సాధిస్తే... రేవంత్ ప్రభుత్వం ఆమెకు ఎలాంటి ప్రోత్సాహకం ప్రకటించలేదని దుయ్యబట్టారు. బీసీ విద్యార్థిని అయినందుకే ఆమెను

పట్టించుకోలేదా? అని ప్రశ్నించారు. తక్షణమే నందినికి కోటి రూపాయల నజరానా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే... వీరితో పాటు టీన్యూస్ రిపోర్టర్ పై కూడా కేసులు పెట్టారని విమర్శించారు. ఆ ఇద్దరు విద్యార్థినులను కూడా పీఎస్ లో 2 గంటల సేపు విచారించారని చెప్పారు. చదువుకోవాల్సిన విద్యార్థినులను పీఎస్ లో పెడతారా? అని మండిపడ్డారు.

# ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు..?

- మొదటి పేజీ తరువాయి

అమరవీరులకు సంతాపం తెలియజేస్తున్నారు. తాజాగా, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దీనిపై స్పందించారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ఆ జవాన్ల త్యాగాన్ని ఈ దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. "దేశ చరిత్రలో ఇదొక బ్లాక్ డే. ఈ దుర్ఘటన జరిగి ఆరేళ్లు అవుతోంది. ఈ దాడితో ఎక్కువగా లబ్ధి పొందింది ఎవరు? దాడులకు సంబంధించి విచారణలో ఏం తేలింది? భద్రత వైఫల్యం పట్ల ఎవరు బాధ్యత తీసుకున్నారు? కాంగ్రెస్ పార్టీ అడిగిన ఈ ప్రశ్నలకు బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు. పుల్వామా దాడిపై శ్వేతపత్రం అడిగితే విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదు" అని షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ తొలిరోజు విచారణ

- మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. నెయ్యి కల్తీ చేయాలని ఎవరైనా మీకు చెప్పారా? అని ప్రశ్నించారు. బోలేబాబా డెయిరీ నుంచి తిరుపతికి తీసుకువచ్చిన నెయ్యి ట్యాంకర్లలో ఎంత శాతం కల్తీ కలిసిందని సిట్ అధికారులు ప్రశ్నించారు. భారీ స్థాయిలో కోరినంత నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం లేకపోయినా... ఎందుకు టీటీడీ ప్రతిపాదనకు సరేనన్నారని ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ రాజశేఖర్ తో ఎప్పటి నుంచి పరిచయం ఉంది? కల్తీ నెయ్యి సరఫరా చేసి ఎంత కమీషన్ పొందారు? మీకు సపోర్ట్ చేసిన రాజకీయ నేత ఎవరు? అని సిట్ అధికారులు ప్రశ్నించారు.

# అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు... కూటమి ప్రభుత్వ నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు.

నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

# అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, కేసు పెట్టిన వ్యక్తిని బెదిరించడం, కిడ్నాప్ చేయడం వంటి చర్యలు దారుణమని అన్నారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానించారని మండిపడ్డారు. ఆనాటి సీఎం జగన్ అసెంబ్లీలో పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని... దీనికి పురాణాలే సాక్ష్యమని చెప్పారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశారని, బాబాయ్ పై గొడ్డలి వేటు వేశారని అన్నారు. అమరావతి మహిళలపై దాడులు చేయించారని మండిపడ్డారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

- మొదటి పేజీ తరువాయి

బట్టబయలు చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?" అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?" అని ప్రశ్నించారు.

"చంద్రబాబు గారూ...

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# మంత్రి సంధ్యారాణి గన్ మన్ సస్పెన్షన్

- మొదటి పేజీ తరువాయి

ఎస్కార్ట్ వాహనంలో రమణ రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. నిన్న ఉదయం తన రైఫిల్ ను జిల్లా కేంద్రంలో అప్పగించారు. అయితే బుల్లెట్లు ఉన్న మేగజీన్ ను మాత్రం అప్పగించలేదు. విజయనగరం సమీప గ్రామానికి చెందిన రమణ... వ్యక్తిగత పనులపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద గల డాక్యుమెంట్ రైటర్ వద్దకు వెళ్లారు. ఆ సమయలో తన చేతిలో ఉన్న సంచిని కిందపెట్టి, పనిలో పడిపోయారు. ఆ తర్వాత చూస్తే సంచి కనిపించలేదు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బ్యాగ్ కోసం గాలిస్తున్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు బ్యాగ్ ఆచూకీ లభించలేదు.

## పుష్ప యాగంతో ముగిసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కావలిపెన్ పవర్ ఫిబ్రవరి 14 :** కావలి ముసునూరు హనుమత్ క్షేత్రంలో ఫిబ్రవరి 6న తోమాల సేవతో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం పుష్పయాగంతో అత్యంత వైభవంగా ముగిశాయి. ఆలయ వ్యవస్థాపకులు, ప్రధానార్చకులు వేదగిరి సూర్యనారాయణాచార్యులు నేతృత్వంలో తిరుమల వేద పండితులు మురళి, త్రినాద్ తదితరుల ఆధ్వర్యంలో ఎనిమిది రోజులపాటు పూజా క్రతువులు వైభవంగా జరిగాయి. గురు వారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వార్లకు తులసీ సహిత ఇరవై ఒక్క రకాల పుష్పాలతో వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పుష్పయాగం జరిగింది. ఉభయకర్తలకు, తరలి వచ్చిన భక్తులకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహంతో కావలి పట్టణానికి, ప్రజలకు మేలు జరగాలని ప్రధానార్చకులు సూర్య నారాయణాచార్యులు ఆకాంక్షించారు. గ్రామోత్సవాల్లో సహకరించిన ముసునూరు, కావలి పాత ఊరు, శాంతినగర్, వెంగళరావు నగర్, బాపూజినగర్ తదితర ప్రాంతాల



ఉభయకర్తలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఉభయకర్తలకు మత్స్య అవతారంలో గల విష్ణుమూర్తి చిత్రపటాలను అందజేశారు.

# పెన్ పవర్

## పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

### 1060 మంది సిబ్బందితో ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, నెల్లూరు, ఫిబ్రవరి 14 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా 1060 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ తెలిపారు. శనివారం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్న సందర్భంగా కందుకూరులోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపం నందు శుక్రవారం ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయి బందోబస్త్‌ను మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరిస్తూ బ్రీఫింగ్ నిర్వహించారు. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరు కావాలన్నారు. ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివి ఐపి కాన్వాయ్, కంటిన్ జెంట్ ప్లాన్‌తో పాటు బందోబస్త్ కూర్పు చేసి, ప్రధానంగా ట్రాఫిక్ కాంపో నెంట్‌తో పాటు అన్ని సెక్టార్ లు, రూట్, రూఫ్ టాప్ బందోబస్త్‌లు పటిష్టం చేయడం జరిగిందన్నారు. కల్వర్ట్ చెకింగ్, బాంబ్ , డాగ్ స్క్వాడ్ లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్.ఒ.పి., కూంబింగ్ లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వ్యతిరేఖ దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని, వి.వి.ఐ.పి.లు బస చేసే ప్రదేశాలను వంద శాతం చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా చూడాలన్నారు. ప్రతిఒక్కరూ మాన్ ప్యాక్ ను గమనిస్తూ ఉండాలన్నారు. అందరికీ వసతి, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీ బ్రీఫింగ్ అయ్యేంత వరకు విధులలోనే ఉండాలన్నారు. అందరు అప్రమత్తంగా ఉండి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి బందోబస్తును కొత్తగా చేస్తున్నామనే తరువాయి 4లో..

## కలిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల

### రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపండి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**కలిగిరి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** కలిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది విధులు, గురించి అడిగి తెలుసుకున్నారు. ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే అర్జీదారులకు ఒకటి రెండు రోజుల లోపల ధ్రువీకరణ పత్రాలు అందే విధంగా చూడాలని తెలిపారు. అర్జీదారుల పట్ల గౌరవంగా మెలగాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వాటి పరిష్కారం మార్గాలు చూపాలని తెలిపారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, పరిష్కారం చేయగలిగినవి వెంటనే పరిష్కరించాలని, మిగిలినవి జిల్లా అధికారుల దృష్టిలో ఉంచి, వాటి ప్రక్రియ సరిగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కూడా కాపాడాలన్నారు. కార్యాలయం సిబ్బంది పట్ల సంతృప్తి



వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బాధితుల నుండి వివరాలను సేకరించి వాటి పరిష్కారం మార్గం చూపాలని అధికారులను ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** కావలి పట్టణంలో తొమ్మిదో వార్డులో టిడిపి పార్టీ చెందిన పసుపులేటి కృష్ణ-పద్మావతి వారి కుమారుడు వెంకటరమణ నలుగు కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యేను ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని అందుకొని శుక్రవారం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశీర్వదించారు.

### నేడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎంపీడీవో సి.హెచ్.శ్రీదేవి



**కావలి పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నేడు మూడవ శనివారం సందర్భంగా కావలి రూరల్ మండల పరిధిలోని 17 పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు శుభ్రపరచడం మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు చేపట్టి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు మూడు డస్ట్ బిన్‌లు ఎరుపు, ఆకుపచ్చ, బ్లూ, ఈ మూడు డస్ట్ బిన్‌లు ఏవిధంగా వాడాలి అనేది కూడా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. తడి చెత్తకు గ్రీన్ డస్ట్ పిన్ ,పొడి చెత్తకు రెడ్ డ్రస్ట్ పిన్, హానికరమైన చెత్తకు బ్లూ డ్రస్ట్ పిన్, వాడడంపై ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కార్యాలయ ఆవరణంలో ఉన్న పరిసరాలను అన్నిటిని కూడా పరిశుభ్రంగా చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆ పరిసర ప్రాంతాలలో ఆకుపచ్చగా ఆహ్లాదకరంగా ఉండేందుకు మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి కూడా వారి పరిధిలో ఉన్నటువంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీ శిక్షణ తరగతులు

### పోషన్ పడాయి బిపై అవగాహన కల్పించిన సూపర్‌వైజర్లు





**కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** కావలి పట్టణం లోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులలో భాగంగా శుక్రవారం రెండవ రోజు సూపర్వైజర్లు జి.సుహాసిని, ఎ.విజయలక్ష్మి, పడాయి భి, పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు సమగ్ర పౌష్టికాహారాన్ని అందించేలా అంగన్వాడి కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. ముఖ్యంగా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను కూడా అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేయాల న్నారు. కేవలం పౌష్టికాహార లోపం కారణంగా అనేక మంది గర్భిణీలు కాన్పుల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గర్భిణీలు తప్పనిసరిగా పాలు గుడ్లు, ఆకుకూరలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా సమపాళ్లల్లో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మండల పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమికుల దినోత్సవం రోజే

# దారుణం

### ముద్దాయిని కఠినంగా శిక్షించాలి : సి.శారద



**కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** ప్రేమికుల దినోత్సవం పేరుతో యువత తమ యవ్వన దశలో పక్కదారులు తొక్కుతూ మంచి చదువులు చదివి ఉన్నత స్థితిలో ఉండాల్సిన విద్యార్థిని, విద్యార్థులు తమ అనైక్యతతో వారి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని విశ్రాంతి ప్రధానోపాధ్యాయురాలు సి.శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా 23 ఏళ్ల యువతిపై ప్రేమపేరుతో గణేష్ అనే వ్యక్తి ఆ యువతీపై కత్తితో దాడి చేసి నోట్లో యాసిడ్ పోసి ప్రాణాలు తీసే అంత దౌర్భాగ్యస్థితికి దిగజారిన గణేష్ ప్రస్తుతం రాష్ట్రంలో సంచలనంగా మారిందని తెలిపారు. తాను ప్రేమించిన యువతికి పెళ్లి అని తెలిసే సరికి తనకు దక్కనిది మరొకరికి దక్కడం ఏమిటి అనే దురహంకారంతో సైకోగా ప్రవర్తించి ఈ దాడికి పాల్పడేలా చేసిందని తెలిపారు. వాలంటైన్స్ డే పేరుతో యువత పెడదారున తమ జీవిత గమ్యాన్ని మరియు లక్ష్యాన్ని ఏర్పరచుకొని రాజబాటలో నడవాలి కానీ ఇలాంటి ప్రేమోన్మాదంలో పడకుండా వారి జీవితాలు ముళ్ళబాటలో కాకుండా చక్కని మార్గంలో నడిచేందుకు తమ ప్రయత్నాలు సాగించాలని తల్లిదండ్రులు బిడ్డల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కాకుండా, అలాగే కాలేజీలో చదువుతున్న కాలేజీకి ఒక మంచి పేరును తీసుకురావాలని జీవిత విలువలు కూడా తెలుసుకోవాలని తెలిపారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు వారి పద్ధతులను అలవాట్లను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలని విశ్రాంతి ఉపాధ్యాయులు శారద తెలిపారు.

## జీవో నెంబర్ 117పై ఎంఈఓలతో ఎమ్మెల్యే కాకర్ల సమావేశం



**కలిగిరి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరి మండల ఎం.ఈ.ఓ ఆఫీస్ ప్రాంగణంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్య వ్యవస్థలో చేపట్టిన మార్పుల గురించి జరిగిన సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, ప్రజల దగ్గర నుండి అర్జీల ద్వారా వచ్చిన సమస్యల గురించి పరిష్కారము మార్గమును తెలపాలని అధికారులను తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుట కొరకు స్థానిక నాయకులు కూడా విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను విద్యను అభ్యసించే విధముగా కృషి చేయాలని, విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను అన్వేషించాలని, అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తమ గ్రామం నుండి పాఠశాల మధ్య దూరం ఒక కిలోమీటర్ దాటిన యెడల ఒక్కొక్క విద్యార్థికి రవాణ ఖర్చుల రూపంలో నెలకు 600 రూపాయలను అందించే విధంగా మార్గదర్శకాలను ఏర్పాటు చేశారని, ఇంకా అవసరమైన సదుపాయాలు సమకూరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌పై నిరసనలకి వామపక్ష పార్టీలు పిలుపు



**కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** కేంద్రఎన్.డి.ఏ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శుక్రవారం కావలి సిపిఎం పార్టీ ఆఫీసులో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంసిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య అధ్యక్ష తన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్య వర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరై, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతులకు, కార్మికులకు, శ్రామికులకు ఉపయోగ పడే బడ్జెట్ కాదని,బడా పారిశ్రామిక వ్యక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ బడ్జెట్ ఉన్నదన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం కొరకు ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించ లేదన్నారు. రైతులు పండించిన పంటకు సమగ్ర చట్టం చేయ లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు పరుగులు తీస్తున్నదన్నారు. మన రాష్ట్రానికి రావాల్సినవిభజన హామీలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేసేది లేదని ఎక్కడ హామీ ఇవ్వలేదన్నారు. ఈ బడ్జెట్ ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు రాయితీలు చేకూర్చే విధంగా ఉన్నదన్నారు. ఈబడ్జెట్ శ్రామికవర్గానికిపొట్టకొట్టే విధంగా ఉన్నదన్నారు. ఇప్పటికే అధిక ధరలు, కరెంటు చార్జీలు రకరకాల యూజర్ చార్జీలతో ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వాలు ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే విధంగా బడ్జెట్ ఉండాలన్నారు. పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఉండటం చాలా దుర్మార్గమన్నారు. బడ్జెట్లో సవరణలు చేయాలని ప్రజలకు, శ్రామికులకు, రైతులకు ఉపయోగ పడేలా ఉండాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు బలిజెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు సరైన ధర కల్పించలేదన్నారు. ఈ బడ్జెట్ రైతులకు తోడ్పడే విధంగా లేదన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన ధరలు లేక రైతులుఇబ్బందిపడుతున్నారన్నారు.రైతులు దేశానికి వెన్నుముకని, పాలకులు చెబుతూ రైతుల నడ్డి విరిచే విధంగా సంస్కరణలు చేస్తున్నారన్నారు.మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. ప్రజలకు కూడా ఉపయోగపడే బడ్జెట్ కాదని,అధిక ధరలు తగ్గించడంలో పాలకులు విఫలం అవుతున్నారన్నారు. ప్రజలకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ఏమీ కాదన్నారు. దీనిపై వామ పక్ష పార్టీలు ప్రజా సంఘాలు రకరకాల పద్ధతులలో నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈబడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. సిపిఐఎంఎల్ నాయకులు ఎల్.లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయని, ఎన్నో బడ్జెట్లు ప్రవేశ పెట్టేరని,ఇప్పటికీ పేదలు నివసించే ప్రాంతాలు అభివృద్ధికి ఆమడదూరంలోఉన్నాయన్నారు.సక్రమంగా రోడ్లు లేవని, తాగేందుకు పుష్కలంగా నీళ్లు లేవన్నారు. కడుపునిండా తిండి తినేందుకు డబ్బులు లేక ఇంకా ఇబ్బందులు పడే పేదలు ఉన్నారని ఈ ప్రభుత్వాలు మాటల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఆమోదకరమైనది కాదన్నారు.ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, దీనిపై వామపక్ష పార్టీలు కలిసి పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ప్రజలు కూడా సమైక్యంగా పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిడిఎఫ్ మాజీ నాయకులు కరవది భాస్కర్, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకురాలు ఎల్.శ్యామలమ్మ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి. మధుసూదన్ రావు సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, సిపిఐ నాయకులు కె.నాగరాజు, దర్గా బాబు,రావి కోటి రెడ్డి, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి.బి.ఎస్. కళాశాల వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న

# వశిష్ట కాలేజ్ కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి






**కావలిపెన్ పవర్ ఫిబ్రవరి 14 :** కావలి పట్టణంలోని స్థానిక మద్దూరు పాడులో ఉన్న డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే బ్లడ్ క్యాంప్‌ను నిర్వహించారు. స్వచ్ఛందంగా రక్తదానాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడడం వలన తమ మేధాశక్తిని పెంచుకోనేందుకు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వశిష్ట జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా అనేది శారీరిక శ్రమ లేదా ఆట యొక్క ఒకరూపం అని తరచుగా క్రీడా పోటీలు యువకులు పాల్గొనడం వలన శారీరిక సామర్థ్యం, నైపుణ్యతను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని తమ మేధాశక్తిని పెంపొందించేందుకు ఆరోగ్యపరంగా దృఢత్వం కలిగి ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మానసికంగా, శారీరకంగా క్రీడల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.రమేష్ బాబు కలిపి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫిజికల్ డైరెక్టర్ పాలేటి మహేంద్ర బాబు పాల్గొన్నారు.

## వి.ఎస్.యూలో ఫిబ్రవరి 27, 28న

# నేషనల్ సైన్స్ డే వేడుకలు-ఓపెన్ హౌస్ 2025



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, నెల్లూరు ఫిబ్రవరి 14 :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఓపెన్ హౌస్ 2025 కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థులకు శాస్త్ర & సాంకేతిక రంగాల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రత్యక్ష ప్రయోగాలు విజ్ఞాన ప్రదర్శనలు ప్రదర్శనలు& పోటీలు ఈ ఏడాది కార్యక్రమానికి "విక్సిట్ భారత్ కోసం భారత యువతకు గ్లోబల్ సైన్స్ & ఇన్నోవేషన్ నాయకత్వాన్ని అందించడం" అనే థీమ్‌ను నిర్ణయించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు మాట్లాడుతూ, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు డిగ్రీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విజ్ఞాన ప్రదర్శనలు, ప్రత్యక్ష ప్రయోగాలు పోటీల ద్వారా తమ శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. భారత యువత గ్లోబల్ సైన్స్ & ఇన్నోవేషన్ రంగాల్లో నాయకత్వం వహించాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ కోట నీల మణికంఠ, డీన్ సి.డి.సి డాక్టర్ ఎం.హుస్సేనయ్య, డాక్టర్ ఎన్.వో.గోపాల్, డాక్టర్ సి.ఎస్.సాయి ప్రసాద్ రెడ్డి, ఎఫ్.ఓ. సిహెచ్. చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ

# రెండవ రోజు శిక్షణ కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 14 :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ నెల్లూరు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతిగా నమోదు అయిన రోజు నుండి బిడ్డకు 24 నెలలు పూర్తి అయ్యే వరకు గల 1000 రోజుల సంరక్షణ గురించి, అంగన్వాడి కేంద్రాలలో 0 నుడి 5 సంవత్సరాల లోప పోషణ పిల్లలను గుర్తించి వారిలో పోషణ మీద దృష్టి పెట్టాలని, బిడ్డకు మొదటి 6 నెలల వరకు తల్లి పాల యొక్క ప్రాముఖ్యత గురించి అలాగే 7 వ నెల నుండి తల్లి పాలతో పాటు బిడ్డకు ఇవ్వవలసిన అనుబంధ పోషకాహారం గురించి వివరించటం జరిగింది. అంగన్వాడి కేంద్ర పరిధి లోని దివ్యంగ పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వం అందించే సేవల గురించి తెలియ చేయడం జరిగింది అ ఈ శిక్షణ కార్యక్రమం లో సీడీపీఓ కే.లక్ష్మీ దేవి, ప్రాజెక్టు సూపర్వైజర్‌లు స్వరూప, సుకన్య, నాగలక్ష్మి దేవమ్మ, లక్ష్మీ రాజ్యం, కవిత పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరుల స్మరణదినోత్సవం



**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 14 :** జమ్మూ కాశ్మీర్లో పాకిస్తాన్ ప్రేరేపిత జై షే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ జరిపిన ఆత్మాహుతి దాడిలో సిఆర్‌పిఎఫ్ 40 మంది జవానులు మరణించిన సందర్భంగా భారతదేశమంతటా ఫిబ్రవరి 14న బ్లాక్ డేగా జరుపుకుంటుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని బండమిట్ల సెంటర్లోని కార్గిల్ స్థూపం వద్ద వాసవి క్లబ్ ఒంగోల్ సిటిజన్స్, వాసవి క్లబ్ ఒంగోలు సంయుక్త ఆధ్వర్యంలో అమర జవానులకు నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యకరమంలో కార్గిల్ స్థూపంవద్ద అమరులైన వీర జవానులకు కొవ్వొత్తులు వెలిగించి నివాలు అర్పించి జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూమా శ్రీనివాసులు, ఒంగోలు క్లబ్ అధ్యక్షులు కొప్పురావూరి భరత సింహా, కార్యదర్శులు మద్దాలి శివప్రసాద్, కోశాధికారులు, జోన్ ఛైర్మన్ పబ్బిశెట్టి గోవర్ధన్, రీజియన్ ఛైర్మన్ సిహెచ్ సత్యనారాయణ, అధికారులు దర్శి మనోహర్ చంద్రశేఖర్, నేరెళ్ల శ్రీనివాసరావు, రాధా రమణ గుప్తా జంధ్యం, స్వర్ణ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామానికి చెందిన పాలపర్తి భాస్కర్ రావు-కోమలి కుమార్తె జోష్ట నలుగు కార్యక్రమం రుద్రకోటలో వారి స్వగృహం నందు జరిగింది. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు. అలాగే కావలి పట్టణం 9వ వార్డు అరటితోటలో టిడిపి పార్టీకి చెందిన పసుపులేటి కృష్ణ-పద్మావతి కుమారుడు వెంకటరమణ నలుగు కార్యక్రమం వారి స్వగృహం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు. కావలి రూరల్ మండలం. చెన్నాయిపాలెం (పెద్దపట్టపుపాలెం) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, పామంజి పార్వతయ్య - శ్రీమతి వనజ కుమార్తె పుష్పలంకరణ, వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాత్మ, జ్యోతిభాఫూలే, బాలికల గురుకులంలో అవగాహన కార్యక్రమం



**వెంకటాచలం, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** మహాత్మ జ్యోతిభా పూలే బాలికల గురుకుల పాఠశాలలో వెంకటాచలం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సుబ్బారావు&పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి.రమణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆడపిల్లల రక్షణ సమాజంలో వారికి ఎదురయ్యే సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మహిళా హక్కులు, చట్టపరమైన రక్షణలు, స్వీయరక్షణ పద్ధతులు మొదలైన అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పి. సుబ్బారావు మాట్లాడుతూ, ఆడపిల్లలు ఎటువంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి. సమాజంలో వారిపై జరిగే అఘాయిత్యాలను తట్టుకుని, చట్టాన్ని ఆశ్రయించి న్యాయం పొందేలా అవగాహన కలిగి ఉండాలి. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వల్ల చట్టపరమైన సహాయాన్ని పొందవచ్చు. పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి. రమణ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అని తెలిపారు. విద్యార్థులు స్వీయరక్షణ పద్ధతులు నేర్చుకోవడం, హెల్ప్ లైన్ నంబర్లు గుర్తుంచుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పొదలకూరు మండలంలో కాకాణి పర్యటన

## గ్రామస్తులు, మహిళలను అప్యాయంగా పలుకరించిన కాకాణి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు, ఫిబ్రవరి 14 :** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, నేదురుమల్లి గ్రామంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేయడంతో, ఎక్కడకు వెళ్లినా, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది అని అన్నారు. చంద్రబాబు ఓట్లు వేయించుకొని సంక్షేమ పథకాలు ఇవ్వకుండా మోసం చేశాడంటూ, మహిళలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు అని చంద్రబాబు పాలనలో అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, అరెస్టులు తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు.

సోమిరెడ్డి గ్రామాలలోని సహజ సంపాదనను కొల్లగొట్టడం, విచ్చలవిడిగా అవినీతికి పాల్పడడం తప్ప, ప్రజల గురించి పట్టించుకోవడం లేదన్నారు. సోమిరెడ్డి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ, తాను అభివృద్ధి చేశానంటూ మాట్లాడడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో దోపిడీకి పాల్పడడం తప్ప, గ్రామాలలో ప్రజల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని అన్నారు. సోమిరెడ్డి ధనదాహానికి ఇరిగేషన్ కాలువ పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేయడంతో, రైతుల ఇక్కట్లు వర్ణాతీతం అని సోమిరెడ్డికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ, రైతులకు ఎరువులు అందించడం, విద్యుత్ సరఫరా చేయడం, ధాన్యానికి మద్దతు మద్దతు ధర కల్పించడంలో లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉంటూ, అధికారం ఉన్నా, లేకపోయినా అవసరమైన ప్రతి సందర్భంలో నా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# గాంధీనగర్ సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్



**ఒంగోలు కార్పొరేషన్. పెన్ పవర్. ఫిబ్రవరి 14 :** ఒంగోలు నగరంలోని మంగమూరు డొంకుల గల గాంధీనగర్ సచివాలయం, శివ ప్రసాద్ కాలనీ సచివాలయాన్ని ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు కాకపోవటంతో గమనించి వారికి షోకాస్ నోటీస్ జారీ చేయవలసినదిగా క్రింద సాయి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలను తనిఖీ చేయడం జరిగిందని సిబ్బంది హాజరు తక్కువగా ఉందని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జి ఎస్‌డబ్ల్యూఎస్ యాక్టివిటీస్కు సంబంధించి ఎవరి పురోగతితక్కువగా ఉందో వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది రిజిస్టర్ సరిగా నిర్వహించకపోవడం గమనించి పలు సూచన చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం



**(3వ పేజీ తరువాయి)** ఉద్దేశంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రధాన కూడళ్ళలో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలలో పూర్తి స్థాయి కాన్వాయి ట్రయిల్ రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(ఏఆర్) ముని రాజ, డీఎస్పీలు శ్రీనివాసులు, సింధు ప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు, చెంచు రామారావు, శ్రీధర్, సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీలు, హోం గార్డ్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## తాళ్లూరి కృష్ణయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 14 :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం కాట్రాయపాడు టిడిపి సీనియర్ నాయకుడు తాళ్లూరు సుధాకర్ నాయుడు తండ్రి అనారోగ్యంతో తాళ్లూరు వెంకట కృష్ణయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతికాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్



**పెద్ద దోర్నాల, పెన్ పవర్, ఫిబ్రవరి 14 :** మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో హాజరైన వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా కార్యాలయంలో తహసిల్దార్ కిన్నెర శాంతి డిప్యూటీ తహసిల్దార్ సాలమ్మలు గైర్హాజరైనట్లుగా గుర్తించడం జరిగింది. కార్యాలయములో ప్రజల నుండి వచ్చిన వినతుల గురించి ఎంతమంది వస్తున్నారు అనే విషయాలపై ఆరా తీసివారికి చేసిన సేవలగురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా వివిధ పనుల పై వచ్చినటువంటి ప్రజల నుండి వారి యొక్క అభిప్రాయాలు తీసుకోవడం వారికి అక్కడ అందేటువంటి సేవలు గురించి వారి నుండి విషయాలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసేటువంటి సిబ్బంది సక్రమంగా విధులకు వేలకు హాజరై ప్రజలకు సరైన సేవలు అందించాలని అలా అందించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేదిలేదని ఇదేవిధంగా కొనసాగితే కాలమే మీయొక్క భవిష్యత్తు నిర్ణయిస్తుందని ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు.

## బంగారు బాల్యంపై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం

**పేన్ పవర్, పామూరు, ఫిబ్రవరి14 :** బంగారు బాల్యంపై ఎంపీడీవో బి.సురేష్ అధ్యక్షతన శుక్రవారం మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రతినెల రెండవ శుక్రవారం బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలుపై, బాలల అక్రమ రవాణాపై, విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లను గుర్తించే వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన, 0 నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ కేవీ రామారావు, ఎంఈఓ డివి సుబ్బారావు ఎంఈఓ 1, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎంవిఎస్ శివ పార్వతి, గోళ్ళ పద్మజ, ఏపీఎం జి.విద్యాసాగర్, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ హాజరయ్యారు.

# కిసాన్ మేళాలతో రైతులకు బహుళ ప్రయోజనాలు

## - వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలకు కూటమి ప్రభుత్వంలో పూర్వవైభవం - జాతీయ స్థాయిలో అమలయ్యే పథకాలన్నీ తిరిగి ఏపీ రైతులకు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు, ఫిబ్రవరి 14 :** నెల్లూరు వ్యవసాయ పరిశోధన సంస్థలో నిర్వహించిన కిసాన్ మేళాలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని స్టాళ్లను పరిశీలించి ఆయా పరికరాల ఉపయోగాలను తెలుసుకున్నరు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు నివత్తి చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అందుబాటులో ఉన్న పరికరాలు, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపు పిలుపునిచ్చారు. దేశానికి అన్నం పెట్టేది రైతులే అని

వ్యవసాయ సంబంధిత సమస్యలపై పోరాడే విషయంలో రైతులు కొంత వెనుకబడ్డారు అన్నారు. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలులోకి తెస్తున్నాయి అని అన్నదాతలను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది అని ఎద్దేవ చేశారు. రైతులకు ఎంతో ఉపయోగపడే కిసాన్ మేళాలను ఐదేళ్లలో రెండు మాత్రమే నిర్వహించి సరిపెట్టుకున్నారు అని అన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ రంగానికి 63 వేల కోట్లు ఖర్చుపెట్టారు అని పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం గత ఐదేళ్లలో రూ.80 వేలు కోట్లు ఖర్చుపెట్టాల్సివుండగా రూ.22 వేలు మాత్రమే పెట్టారు అని అన్నారు. ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు బిల్లులు చేసుకున్నారు అని రైతు ప్రయోజనాలతో ముడిపడిన వ్యవసాయ






శాఖతో పాటు ఇరిగేషన్ శాఖను కూడా మూసేశారన్నారు. ప్రభుత్వాలు మారుతుంటాయి కానీ రైతులు, రైతు బిడ్డలు, వ్యవసాయం శాశ్వతం అని రైతుల విషయంలో మా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోంది అని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలకు పూర్వవైభవం తీసుకొస్తోంది అని ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది అని అన్నారు. జాతీయ స్థాయిలో అమలయ్యే అన్ని వ్యవసాయ పథకాలను తిరిగి ఏపీలోనూ అందుబాటులోకి తీసుకొస్తున్నారు అని త్వరలోనే పీఎం కిసాన్ సమ్మాన్-అన్నదాత సుఖీభవ నిధులు రూ.20 వేలు చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు అని సందర్భంగా తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయాలి

● కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 14 :**ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంపై కమిషనర్ భావన నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.వీధులు,డ్రెయిన్లు, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరచడం, పార్కుల్లో తుప్పల తొలగింపు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌లో భాగంగా 'సోర్స్%-%రిసోర్స్' థీమ్‌ను నిర్వహించనున్నారు.తడి చెత్త, పొడి చెత్త,హానికరమైన చెత్తల సేకరణ, తడి చెత్తతో కంపోస్టు తయారీ,అలాగే వ్యర్థాలు వేరు చేయడం ద్వారా సంపద సృష్టి కార్యక్రమాలపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. నగర ప్రజలు కూడా కాకినాడను పరిశుభ్రంగా ఉంచేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత డివిజన్ నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లదేనని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే మనోహర్,సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీచరణ్, ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ మత్స్యరాజు, టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ ర్యాలీలు:

స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం శారదమ్మ గుడి వద్ద గల నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ,ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నగరపాలక అధికారులు తెలిపారు.

# ఎస్పీ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య కు ఘన నివాళి



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 14 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నందు,జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటాన్ని పూలమాల వేసి, అంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని 38 సంవత్సరాల అతి పిన్న వయసులో ముఖ్యమంత్రిగా పని చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం.జె.వి.భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏ.ఆర్ శ్రీనివాసరావు, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు ఆదిత్య విద్యార్థుల అశ్రునివాళి




**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 14 :** స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.పుల్వామాలో భారత సిఆర్పిఎఫ్ జవాన్లపై 2019 ఫిబ్రవరి 14వ తేదీన ఉగ్రవాదుల దాడి జరిగింది. ఉగ్రవాద ముష్కరుల దాడిలో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని ఆదిత్య కళాశాలలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు మంచివి కాదని, ఈరోజు దుర్దినమని అన్నారు.ఫిబ్రవరి 14న బ్లాక్ డే గా ప్రకటించారని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. జవాన్ల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి నివాళు లర్పించారు. జై జవాన్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం బ్లాక్ డే చిత్రాన్ని గీసిన విద్యార్థులకు ప్రోగ్రాం ఆఫీసర్ టి.తేజేశ్వరరావు జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించి వీర జవాన్లకు అశ్రు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,ఐ.గౌరీ ప్రియ, అధ్యాపకులు పృధ్వీ కృష్ణ, ఎల్ ఎస్ వెంకటేష్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి





● డి.ఆర్వో జె. వెంకట్రావు

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 14 :**ఈ నెల 27న జిల్లాలో జరిగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలని తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఏఆర్వో, కాకినాడ జిల్లా రెవెన్యూ జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.

తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో పీవో, ఏపీవో, సెక్టార్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్వో జె.వెంకటరావు కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలకు సంబంధించి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు -2025 పోలింగ్ కేంద్రాల్లో విధులు- పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ మెటీరియల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, పీవో డైరీ, టెండర్ ఓటు, సీక్రెస్సీ ఆఫ్ ఓటు, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు, పోలింగ్ ఏజెంట్లు, మైక్రో అబ్జర్వర్ల విధులు, పోలింగ్ కేంద్రాలు, ఫర్నిచర్, విద్యుత్, పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం వంటి అంశాలను ఏఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవో ఎస్ మల్లి బాబు పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని,బ్యాలెట్ పత్రం బ్యాలెట్ బాక్సుల విధానంలో పోలింగ్ జరుగుతుందన్నారు.

ఈ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు.పోలింగ్ కేంద్రంలో విధులు నివర్తిస్తున్న ఇతర సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ వివరాలతో కూడిన ఫారాలను సక్రమంగా పూర్తి చేయాలన్నారు. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 70,540 మంది ఓటర్లకు 21 మండలాల్లో 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రక్రియ ఈ నెల 27న గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు.పీవోలు 123మంది, ఏపీవోలు 123 మంది, 21మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ఏర్పాటుచేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూముకి సురక్షితంగా తరలించేంతవరకు అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సిబ్బంది అంతా సమర్థవంతంగా పని చేయాలని ఆయన తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా క్షేమం మిన్న




● రక్తదానం మరొకరికి ప్రాణదానం

● జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 14 :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా, శుక్రవారం ఉదయం కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో రక్తదాన శిబిరం, డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది.

ఈ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా తామే స్వయంగా రక్తదానం చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్,ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ లు ప్రజల్లో రక్త దానం చేయడం పట్ల ఉన్న అపోహలను అనుమానాలను పటాపంచలు చేసి స్ఫూర్తిని నింపారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ రక్తదానం చేయటంతో, వారిని స్ఫూర్తిగా తీసుకొని సుమారు 90 మంది అధికారులు, డ్రైవర్లు జిజిహెచ్ కాకినాడ బ్లడ్ బ్యాంకు కు రక్త దానం చేయడం జరిగింది.

ముందుగా ఈ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ క్రమశిక్షణతో మెలగాలని నిరంతరం తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుని డ్రైవింగ్ చేయాలని ఆకాంక్షించారు. వేగంగా కంటే క్షేమంగా రావడం ముఖ్యమని తెలిపారు. రవాణా శాఖ అధికారులు రహదారి భద్రత మీద, కాకినాడ పట్టణ పాఠశాలలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసి, విద్యార్థులను బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని, సత్ప్రవర్తన కలిగి, తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు,కాకినాడ ఎఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఇన్స్పెక్టర్ డిటిఆర్బి గౌరీ శంకర్ , పట్టణ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు లారీ యూనియన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, లారీ ఓనర్లు,డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# తపాలా ఉద్యోగుల నిరసన.



**మండపేట. పెన్ పవర్. ఫిబ్రవరి 14 :**

గ్రామీణ తపాలా ఉద్యోగులకు వేతన కమిటీ వెంటనే నియమించాలని మండపేట తపాలా ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పోస్టల్ శాఖ ప్రైవేటీకరణను ఆపాలని, డెలివరీ కోసం ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ అఖిలభారత తపాలా ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులంతా నిరసన వ్యక్తం చేశారు.

తపాలా శాఖను సేవింగ్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ గా విభజించడానికి వ్యతిరేకిస్తూ ఉద్యోగులంతా నినాదాలతో తమ నిరసనను తెలిపారు. ఈనెల 18 నుండి 23 వరకు ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 25న విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి ధర్నాని విజయవంతం చేయాలని సంఘ నాయకులు కొండపల్లి సూర్యనారాయణ కే ఈశ్వరరావు, ఎండిఎం షరీఫ్ లు కోరారు.

ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు జి వెంకట్రావు, ప్రవీణ్ ప్రియదర్శన్, ఎం మధుసూదన్ రావు, ఎస్ దుర్గాదేవి కె అనూష, ఎం అనూష, కంబాల పవన్ సాయి, వీరభట్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ టి పుల్లేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతు తెలుపుతూ తాళ్లపూడి మండలంలో పలు గ్రామల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం జరిగింది. గ్రామ సచివాలయాలు, హై స్కూల్స్, సొసైటీ ఉద్యోగులను కలిసి, కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తులకు ఓటు వేసి గెలిపించవలసినదిగా కోరారు. కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అద్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. అన్నదేవరపేటలో జి.వి.ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, కొఠారు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

# వీరభద్రపురంలో రీ సర్వే



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**

మండలంలోని డి పాపులేటడ్ గ్రామం అయిన వీరభద్రపురంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు, భూ యజమానులు పూర్తిగా వినియోగించు కోవాలని ఇంచార్జి తహశీల్ధార్ మోహన భారతి కోరారు. వీరభద్రపురంలో రికార్డుల ప్రకారం 467 ఎకరాల విస్తీర్ణంలో భూములున్నాయిని, వాటిలో సుమారు 400 ఎకరాలలో రైతులు సర్వేలో పాల్గొన్నారని, వేరు వేరు గ్రామాల్లో వుంటున్న మిగతా ఎకరాలకు సంభందించిన రైతులు ఒకసారి రీ సర్వే కార్యక్రమానికి హాజరై తమ భూములు పరిశీలించు కోగలరని ఆమె కోరారు. సర్వే పూర్తి అయిన తరువాత ఇబ్బందులు ఎదుర్కోవటం కంటే ముందుగా అథానిమా సచివాలయంలో సర్వే ఆసిస్టెంట్ను కానీ, విఆర్వోను కానీ కలిసి సమాచారం తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఇంచార్జి తాహశీల్దార్ తో పాటు మండల సర్వేయర్ సత్యనారాయణ కూడా ఉన్నారు.

## పోచవరం, ప్రక్కిలంక గ్రామాల్లో సమిత్వ సర్వే



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**మండలంలోని పోచవరం, ప్రక్కిలంక గ్రామాలు మోడల్ గ్రామలుగా గుర్తించి సమిత్వ సర్వే చేపట్టినట్లు తాళ్లపూడి ఎంపీడీఓ టి.బి.వి.రమణ తెలిపారు. ఈ మేరకు సర్వే జరుగుతున్న తీరును జిల్లా పంచాయతీ అధికారిణి అమ్మాజీ, డివిజనల్ పంచాయతీ అధికారిణి శాంతామణి గ్రామాలను సందర్శించారు. గ్రామాల్లో గల ప్రతి ఇంటి స్థలాలను రోవర్, సాటిలైట్ ద్వారా కొలతలు, ఇంటి హద్దులు సేకరిస్తారని అన్నారు. వీరితో పాటు ఇంచార్జి ఈ.ఓ(పిఆర్ అండ్ ఆర్డీ) వీరన్న, ఆయా పంచాయతీల కార్యదర్శులు వున్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపిద్దాం



**టిడిపి నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్**

**గంగవరం ,పెన్ పవర్, ఫిబ్రవరి 14:**కూటమి అభ్యర్థి పేరాబత్తులు రాజశేఖరం ను గెలిపిద్దాం అంటూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగుతుంది.ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం, గంగవరం మండలం కొత్త గంగవరం-1 పాత గంగవరం-2 గ్రామాల్లో రంపచోడవరం నియోజకవర్గ తెదేపా పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు స్థానిక టిడిపి జనసేన నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఒకటవ ప్రాధాన్యత ఓటును రాజశేఖర్ కు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కుంజం సిద్దు,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ,మాజీ కో ఆప్షన్ సభ్యులు కొమ్మన చిన్నారావు, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, సత్యవేణి, గవరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులు లేనిదే దేశ సరిహద్దులో రక్షణ లేదు

- పుల్వామా దాడి ఘటనలో మృతి చెందిన జవాన్లకు నివాళులు అర్పించిన: ఎమ్మెల్యే సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్, ఫిబ్రవరి14:**2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద కారుతో ఆత్మాహుతి బాంబు దాడి ఘటనలో మృతి చెందిన వీర జవానులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతాపం ప్రకటించారు.కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి,బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవానులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.సైనికులు లేనిదే దేశ సరిహద్దులో రక్షణ లేదని సైనికుల త్యాగాలను సత్యానందరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లోడ్ వాహనాలపై కూలీలను తరలిస్తే కఠిన చర్యలు

గంగవరం ఎస్ఐ వెంకటేష్





**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**లోడు వాహనాల్లో లోడ్డుతో పాటు కూలీలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని గంగవరం ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం గంగవరంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా సక్రమంగా ఉండాలని సూచించారు. లోడు తో పాటు కూలీలను కూర్చోబెట్టుకుని వెళ్తున్న ఏడు వాహనాలకు సుమారు 2500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు. ఆయన వెంట గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పీసా చట్టం పై అవగాహన పెంచుకోవాలి

ఎంపీడీవో లక్ష్మణరావు





**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**గిరిజన గ్రామాల్లో స్వయం పాలన కోసం ఏర్పాటుచేసిన పిసా చట్టం గురించి అధికారులు ప్రజాప్రతినిధులు పీసా కమిటీ సభ్యులు అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన పీసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులకు పీసా చట్టంపై శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా పీసా గ్రామ సభ ప్రాముఖ్యత గిరిజన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, తాహసిల్దార్ శ్రీనివాసరావు, సిడిపిఓ లక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు







**కొత్తపేట, పెన్ పవర్ ఫిబ్రవరి14:**కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈసమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీయే అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే తెలుగుదేశం పార్టీ శ్రేణుల లక్ష్యంగా పని చేయాలని అని అన్నారు.మన ప్రియతమ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించుకోవడం కోసం, పట్టభద్రుల ఓట్లను పొందడం కోసం విశిష్ట కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాపార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి,యువ నాయకులు బండారు సంజీవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పట్టభద్రుల వద్దకు వెళ్లి పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కొత్తపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీ తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు





**పెనుమదం అల్లంగుంట సాయిబాబా ఆలయ వార్షికోత్సవం**

**పెనుమంట్ర(పోడూరు),పెన్ పవర్, ఫిబ్రవరి 14:**పోడూరు మండలం పెనుమదం శివారు అల్లం గుంటలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వర్గీయ గుబ్బల వీరాస్వామి, నర్సమ్మ జ్ఞాపకార్థం దాతలు వీరవల్లి సత్యనారాయణ లక్ష్మీ ప్రసన్న దంపతులు నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం 12వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన స్వర్గీయ ముచ్చర్ల వెంకటరత్నం శేషారత్నం దంపతుల కుమార్తె అల్లుడు కర్రే సోమేశ్వరి బాలకృష్ణ రావు దంపతులు విరాళంగా ఇచ్చిన స్థలంలో గత 12 ఏళ్ల క్రితం దాతలు శిరిడి సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు. గ్రామానికి చెందిన గుబ్బల లక్ష్మీనారాయణ శాంత కుమారి దంపతులు చేతుల మీదుగా ఆలయంలోని సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకాలు, హారతి పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం వేడుకలు పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఆఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పెయ్య దూడల అందాల ప్రదర్శన



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**ప్రభుత్వం అందిస్తున్న కృత్రిమ పెయ్య దూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్.అనిత అన్నారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కృత్రిమ మేలు జాతి దూడల అందాల ప్రదర్శన నిర్వహించారు. ఆరు నెలల లోపు దూడల ప్రదర్శనలో ఎంపికైన ఉత్తమమైన మూడింటికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఎల్డిఏ డాక్టర్ కళ్యాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ఆధునీకరించిన లింగ నిర్ధారిత గర్భాదారణ ద్వారా కోరుకున్న పెయ్య దూడలను పొందవచ్చని, ఈ రకం గర్భాదరణ ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యవంతమైన దూడల పెంపకం ద్వారా అధిక పాలనిచ్చే పాడి పశువులను పొందవచ్చని సూచించారు. అనంతరం నట్టల నివారణ మందులు, కాల్షియం, లివర్ టానిక్స్, పాలకేనులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి భాను ప్రసాద్ రావు, న్యాయమూర్తులు డాక్టర్ వి.వి. రమణమూర్తి, డాక్టర్ వినోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల పత్రిక యాజమాన్యంపై ఫిర్యాదు

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఫిబ్రవరి 14 :**ఏలూరు జిల్లా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై ఆంగ్ల పత్రికలో అనుచిత వ్యాఖ్యలు చేయడంపై కూటమి నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే బాలరాజు పై ఆంగ్ల పత్రికలో తప్పుడు ప్రచారాలపై ఆరోపణలపై ఫిర్యాదు చేశారు .ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేసి ఆయన ప్రజలకు సేవ చేస్తుంటే ఆంగ్ల పత్రిక దుష్ప్రచారం చేయడం తగదని ఫిర్యాదులు పేర్కొన్నారు .ఎమ్మెల్యే బాలరాజు పై అధిష్టానం ఎంతో పరిపాలన దక్షుడని పేరు ప్రఖ్యాతలు కలిగి ఉంటే ఆంగ్ల పత్రిక దురుద్దేశంతో దుష్ప్రచారం చేయడం తగదని కూటమి నాయకులు పేర్కొన్నారు . ఆంగ్ల పత్రిక యజమానియం పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఫిర్యాదు చేసిన వారిలో ఏలూరు జిల్లా జనసేన పార్టీ ముఖ్య నాయకులు కరాటం సాయి ,గడ్డ మణుగు రవికుమార్ ,గిరిజన నాయకులు చిర్రి రాంపండు, మెట్ట బుచ్చిరాజు, ఎంపీటీసీ నాలి శ్రీను ,ఏడు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఒత్తిడికి లోనవ్వద్దు ఎంపిడిఓ



**అల్లవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బందికి ప్రస్తుతం నిర్వహిస్తున్న పలు సర్వేలు, సొసైటీ సభ్యుల ఈ కే వైసి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు విధి నిర్వహణలో ఒత్తిడికి లోను కాకుండా శారీరక మానసిక ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పూర్తి సహకారం ఉంటుందని సాంకేతిక సమస్యలు కార్యాలయం దృష్టికి తీసుకు రావాలన్నారు.

ఏం ఎస్ ఏం ఈ , మిస్సింగ్ సిటిజన్, హౌస్ హెూల్డ్ ఇమేజ్, ఔట్ ఆఫ్ ఏ పి వంటి వాటిలో లక్ష్యాలు మేరకు ప్రణాళిక బద్దంగా వ్యవహరించి పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

మండల వ్యవసాయ శాఖ అధికారి కె విశ్వనాథ్



**గంగవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 14:** సొంత భూమి గల రైతులు కోసం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను త్వరితిగతిన పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ సూచించారు. శుక్రవారం మండలంలోని బైనపల్లి లో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ (డిజిటలైజేషన్) చేయటానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య( యూనిక్ ఐడి) ఆధార్ కార్డ్ తరహాలో రైతులకు అందించనుంది అని, కావున ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు,రాయితీలు పొందాలంటే 14 అంకెల విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవాలని సూచించారు. సొంత భూమి గల రైతులు మాత్రమే నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు( పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ) రాయితీలు, పెట్టుబడి మరియు ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీస మద్దతు ధర, పంట రుణాలు, మరియు వివిధ రకాల వ్యవసాయ అనుబంధం శాఖల సేవలు మొదలగునవి పొందటానికి ఉపయోగపడుతుందని అన్నారు.ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవడానికి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా1-బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకురావాలని ఉన్నారు. రైతులు గ్రామ సచివాలయాల్లో గల రైతు సేవ కేంద్రాల వద్దకు వెళ్లి నమోదు చేయించుకోవాలన్నారు. వీఆర్వోలు రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు సహకరించాలని కోరారు.

# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే

**విజయవాడ, ఫిబ్రవరి 15, పెన్ పవర్:** వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు.వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల దృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది.కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే



ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు.వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు.ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.

కేసు ఏంటి..

రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

పక్కాగా సెక్షన్లు

వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు. అయితే విచారణ ముగిసిన తర్వాత వల్లభనేని వంశీని వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో హాజరుపర్చనున్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

**తిరుపతి, ఫిబ్రవరి 15, పెన్ పవర్:** ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. దీంతో రోజాకు రానున్న రోజులు కష్టాలు తప్పవని వైసీపీ నేతలే చెబుతున్నారు.



నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రిలాక్స్ మూడ్ లో చంద్రన్న

**విజయవాడ, ఫిబ్రవరి 14,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు ఒకలా ఉంటారు. వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరించేవారు. అయితే ఈసారి మాత్రం గత పథ్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనిపించని మార్పు చంద్రబాబులో ఇప్పుడు కనిపిస్తుంది. గత పథ్నాలుగేళ్లు చంద్రబాబు నిర్విరామంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తనకుతానే రాష్ట్రానికి సీఈవోగా ప్రకటించుకున్నారు. ఆయన నాడు ఉంటే సీఎం ఆఫీసులో లేకుంటే జిల్లాల పర్యటనల్లో మరీ లేకపోతే పార్టీ కార్యాలయంలో... ఇలా గడిచేది ఆయన దినచర్య. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా 2014 నుంచి 2019 వరకూ దాదాపు అదే పంథాను కొనసాగించారు. కానీ ఈసారి మాత్రం ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. రిలాక్స్ మూడ్ లో కనిపిస్తున్నారు. అంటే గతంలో మాదిరిగా అధికారులపై హడావిడి చేయడం కనిపించడం లేదు. ఆకస్మిక తనిఖీలు లేవు.తనను 1995 నాటి ముఖ్యమంత్రిగా చూస్తారని చంద్రబాబు ఆ మధ్య చెప్పినప్పటికీ ఆ విధమైన పోకడలకు ఆయన పోవడం లేదు. ఎంత కష్టపడినా ఇంతేలా అనుకున్నారో? మరి మరో కారణమో తెలియదు కానీ నాటి చంద్రబాబులో ఉన్న ఫైర్ కనిపించడం లేదన్నది ఆయనను దగ్గర నుంచి గమనిస్తున్న నేతలు చెబుతున్నారు. నాడు సెక్రటేరియట్ లో ఎనిమిదన్నర గంటల వరకూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేవారు. తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్




భవన్ కు వచ్చేవారు. అక్కడ నేతలతో దాదాపు రాత్రి పది గంటల వరకూ చర్చించే వారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? నేతలకూ దూరంగానే... కానీ ఇప్పుడు నేతలతో చర్చించడం పూర్తిగా మానేశారంటున్నారు. ఏదైనా ఎన్నికలుంటే తప్ప ఆ జిల్లా నేతలతోనూ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశమవ్వడం లేదు. ఇక ప్రతి శనివారం పార్టీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లాలనుకున్నా పని వత్తిడితో అన్ని సార్లూ అది సాధ్యం కావడం లేదు. కానీ వీలున్నప్పుడల్లా శనివారం మాత్రం పార్టీ ఆఫీసుకు వెళ్లి కార్యకర్తల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఆదివారం అయితే ఆయన చాలా రిలాక్స్ గా కనిపిస్తున్నారు. వీలయితే శని, ఆదివారాలు హైదరాబాద్ వెళ్లిపోతారు. మంత్రులకు కూడా ఆదివారాలు ఫ్యామిలీలతో గడపాలని చంద్రబాబు చెప్పడం చూసి ఆయనలో వచ్చిన మార్పుకు సీనియర్ నేతలు విస్తుపోతున్నారు. ఒకనాడు తాను నిద్రపోను.. మిమ్మల్ని నిద్రపోనివ్వననే నినాదం చంద్రబాబు అందిపుచ్చుకున్నారు.అలుపెరగకుండా పనిచేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత మాత్రం ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలకు సచివాలయానికి వస్తారు. తిరిగి ఆరు గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటున్నారు. లోకేష్ చేతికి రాజకీయంగా అందిరావడంతో పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. జిల్లాలో నేతల మధ్య విభేదాలనుకూడా లోకేష్ పరిష్కరిస్తుండటంతో చంద్రబాబుకు పెద్దగా రాజకీయంగా పనిలేకుండా పోయిందంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే ఆయన పరిమితమవుతూ తన ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకుంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద 1995 నాటి చంద్రబాబుకు 2025 నాటి చంద్రబాబుకు మధ్య ముప్ఫయి ఏళ్ల తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నది పార్టీవర్గాల టాక్.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# నెక్ట్స్ కోడాలేనా

**విజయవాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్ట్స్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి.టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు. కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు. . ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్ట్స్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బదులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# గ్రాడ్యేయేట్ ఎన్నికల ప్రచార జోరు

**కాకినాడ, ఫిబ్రవరి 14, పెన్ పవర్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# చికెన్ ప్లేస్ లోకి మటన్...

**ఏలూరు, ఫిబ్రవరి 14,పెన్ పవర్:** వెంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందట.. అలా ఉంది.. ఇప్పుడు బర్డ్‌ఫ్లూ వైరస్ శుభకార్యాలయాలపై ఎఫెక్ట్ పడుతోంది. మహూర్తాలు బాగున్నాయని పెళ్లిలు, ఇతర శుభకార్యక్రమాలు ఎక్కువ పెట్టుకున్నారురర జనాలు. సడెన్‌గా బర్డ్‌ఫ్లూ రావడంతో దాని ఎఫెక్ట్ భోజనాలపై తీవ్రంగా పడిందని అంటున్నారు నిర్వాహకులు. ఇటీవల కాలంలో ప్రతీ వేడుకకు ముక్కలేకుండా ముద్దదిగదని పరిస్థితి నెలకొంది. చాలా మంది నాన్‌వెజ్ వంటకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు పెళ్లి వేడుక రోజున కేవలం వెజ్ వంటకాలు వడ్డిస్తున్నప్పటికీ ఆ తరువాత జరిపే వేడుకలకు, రిసెప్షన్లకు మాంసాహార వంటకాలు తప్పనిసరి చేస్తున్నారు.బర్డ్ ఫ్లూ పుణ్యమా అని నాన్‌వెజ్ వంటకాల్లో చికెన్ స్థానంలో మటన్ వచ్చి చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. బర్డ్‌ఫ్లూ వైరస్ వల్ల లక్షల్లో కోళ్లు మృత్యువాతపడడం, బర్డ్‌ఫ్లూ వైరస్ చాలా వేగంగా వ్యాప్తి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టడి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం వైరస్ ప్రభావం లేదని చెబుతున్నా జనం భయం మాత్రం పోలేదు. ఈ క్రమంలోనే చికెన్, కోడిగుడ్లు అమ్మకాలు పడిపోతున్నాయి. అంతే కాదు పంక్షన్ల మెనూ నుంచి చికెన్ ఐటెం తీసేసి దాని స్థానంలో మటన్ చేర్చుతున్నారు. దీంతో ఒక్కసారిగా ఖర్చు భారీగా పెరగడంతో లబోదిబో మంటున్నారు నిర్వాహకులు. కిలో చికెన్ రూ.250 అదే కిలో మటన్ ధర 800 పైమాటే.. వైరస్ ఉన్నందున మెనూ మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు. దీని బట్టి ఒక్కో కిలోకు సుమారు రూ.500 అదనంగా ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా పంక్షన్లలో చికెన్‌లోనే మూడు నాలుగు రకాల ఐటెమ్స్ పెట్టి కేవలం కర్రీ వరకు మటన్ వండుతుంటారు. ఇప్పుడు మొత్తం మటన్ వండాల్సి వస్తోంది. మటన్ బిర్యానీ వంటి ఐటెం చేయించడంతో ఖర్చు పెరిగిపోతుందంటున్నారు. మరికొన్ని పంక్షన్లలో ఫిష్‌కు ప్రాధాన్యనిస్తున్నారు. దీని వల్ల కూడా ఖర్చు భారీగా పెరిగిపోయిన పరిస్థితి. ఒక కిలో ఫిష్ రూ.300 నుంచి రూ.500 వరకు ఉండడంతో ఫిష్ వంటకాలు చేయించాలన్నా అదనపు ఖర్చు అవుతోంది. బయట తప్పక తినాల్సిన పరిస్థితుల్లో ఎక్కువ శాతం మంది విజిటేరియన్ భోజనానికే ప్రాధాన్యతనిస్తారు. అయితే మాంసాహార ప్రియులు మాత్రం మటన్, ఫిష్‌లతో చేసిన ఐటెమ్స్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెబుతున్నారు. తీరా తినేశాక బిల్లు చూసి ఘొల్లుమనే పరిస్థితి ఉంటుందని చెప్పుకుంటున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## విజేతకు రూ. 20 కోట్లు.. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్ మనీ వివరాలను ఐసీసీ శుక్రవారం (ఫిబ్రవరి 14) వెల్లడించింది. పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో గెలిచిన జట్టు భారీ మొత్తం అందుకోనుంది. విజేతగా నిలిచిన జట్టుకు %వి%2.24 మిలియన్లు ప్రైజ్ మనీ దక్కనుంది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా రూ.20.8 కోట్ల రూపాయాలు. చివరిసారిగా జరిగిన 2017 ఎడిషన్ కంటే 53 శాతం టోర్నీ ప్రైజ్ మనీ పెరగడం విశేషం. రన్నరప్ గా నిలిచిన జట్టుకు 1.12 మిలియన్లు (రూ. 10.4 కోట్లు) అందజేస్తారు. సెమీఫైనల్ లో ఓడిపోయిన జట్లకు రూ. 5.20 కోట్లు.. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి గెలుపుకు రూ. 29.5 లక్షలు లభిస్తాయి. ఐదవ, ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు రూ.3.04 కోట్లు.. ఏడవ, ఎనిమిదవ స్థానంలో నిలిచిన జట్లకు రూ. 1.21 కోట్లు ప్రైజ్ మనీ దక్కుతుంది. 1996 తర్వాత పాకిస్తాన్ ఐసీసీ ఈవెంట్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 19 నుంచి జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి.

నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్‌కు చేరుకుంటాయి. వన్డే ఫార్మాట్ లో టాప్ 8 జట్లు ఆడే ఈ టోర్నీపై భారీ హైప్ నెలకొంది. తొమ్మిదో ఎడిషన్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. పాకిస్తాన్,దుబాయ్ వేదికలుగా ఈ మెగా టోర్నీ జరగనుంది. పాకిస్థాన్ లోని లాహోర్, కరాచీ, రావల్పిండి ఎనిమిది జట్లు ఆడే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

భారత జట్టు పాల్గొనే మ్యాచ్‌లు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. ఈ మెగా టోర్నీ కోసం పాకిస్థాన్, భారత్ జట్లు తప్ప మిగిలిన దేశాలు తన స్క్వాడ్ లను ప్రకటించాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ గ్రూప్ ఏ లో ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్ బి లో ఉన్నాయి.

**మార్చి 4: సెమీ-ఫైనల్ 1 (దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్)**

**మార్చి 5:సెమీ-ఫైనల్ 2 (గడాఫీ స్టేడియం, లాహోర్)**

**మార్చి 9: ఫైనల్ (గడాఫీ స్టేడియం, లాహోర్)**

## వన్డేల్లో బాబర్ వండర్.. కోహ్లీని వెనక్కి నెట్టి ప్రపంచ రికార్డ్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ లో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా పరిమిత ఓవర్ల క్రికెట్ లో దాదాపు సగం రికార్డులు విరాట్ తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ రికార్డ్స్ ఒకొక్కటిగా బ్రేక్ చేస్తూ ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ గా ముందకెళ్తున్నాడు. అయితే సమీప భవిష్యత్తులో కోహ్లీ రికార్డ్స్ బ్రేక్ చేయడం బాబర్ అజామ్ కే సాధ్యమని ఇప్పటికీ చాలామంది క్రికెట్ ఫ్యాన్స్, ఎక్స్ పర్ట్స్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా కోహ్లీని వెనక్కి నెట్టి వన్డేల్లో బాబర్ ఆల్ టైం రికార్డ్ ను ఒకటి నెలకొల్పాడు. ట్రై-సిరీస్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బాబర్ అజామ్ 34 బంతుల్లో 29 పరుగులు పరుగులు చేశాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యంత వేగంగా 6000 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా మాజీ సౌతాఫ్రికా బ్యాటర్ హషీమ్ ఆమ్లా రికార్డ్ ను సమం చేశాడు. రెండో స్థానంలో కొనసాగుతున్న కోహ్లీని బాబర్ వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించడం విశేషం. విరాట్ కోహ్లీకి వన్డేల్లో 6,000 పరుగులు చేయడానికి 136 ఇన్నింగ్స్‌లు తీసుకోగా.. బాబర్, ఆమ్లాకు 123 ఇన్నింగ్స్ లే అవసరమయ్యాయి. విలియంసన్, వార్నర్ 139 ఇన్నింగ్స్ ల్లో 6000 పరుగులు పూర్తి చేసుకొని నాలుగో స్థానంలో నిలిచారు.

బాబర్ ఇటీవలే పెద్దగా ఫామ్ లో లేకపోయినా అతను వరల్డ్ రికార్డ్ సమం చేయడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న ట్రై సిరీస్ లో తొలి మూడు వన్డేల్లో వరుసగా 10,23,29 పరుగులు చేసి విఫలమయ్యాడు. చివరిసారిగా బాబర్ 2023 లో నేపాల్ పై వన్డేల్లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత ఆసియా కప్, వరల్డ్ కప్ లో విఫలమయ్యాడు. దీంతో క్రమంగా బాబర్ ఫామ్ దిగజారుతూ వస్తుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేస్తున్న న్యూజిలాండ్ 30 ఓవర్లలో 120 పరుగులు చేసింది. క్రీజ్ లో మొహమ్మద్ రిజ్వాన్(33), సల్మాన్ అఘా (31) ఉన్నారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ కాదు.. గాయాల ట్రోఫీ: మెగా టోర్నీ నుంచి మరొకరు ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో ఆటగాళ్లను గాయాలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లకు ఈ టోర్నీ బ్యాడ్ లక్ అనే చెప్పాలి. అరడజను మంది స్టార్ ఫాస్ట్ బౌలర్లు గాయాల కారణంగా ఈ మెగా టోర్నీకి దూరమయ్యారు. తాజాగా ఈ లిస్టులో మరొక యువ పేసర్ చేరాడు. న్యూజిలాండ్ యువ ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ తొడ కండరాల గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి దూరమయ్యాడు. న్యూజిలాండ్ క్రికెట్ సియర్స్ స్థానంలో జాకబ్ డఫీని ఎంపిక చేసింది."బుధవారం కరాచీలో జట్టు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సియర్స్ ఎడమ తొడకు గాయమై నొప్పితో విలవిల్లాడాడు. ఆ తర్వాత చేసిన స్కాన్‌లో గాయం అయినట్టు తేలింది. అతనికి రెండు వారాల రెస్ట్ ఇవ్వాలని డాక్టర్లు సూచించారు". అని న్యూజిలాండ్ క్రికెట్ ఒక ప్రకటనలో తెలిపింది. "బెన్ పట్ల గాయం బాధిస్తుంది. చివరి నిమిషంలో ప్రధాన ఈవెంట్ నుండి దూరం కావడం ఎప్పుడూ బాధను కలిగిస్తుంది. ఎందుకంటే ఇది అతనికి మొదటి ప్రధాన ఐసీసీ టోర్నీ". అని ప్రధాన కోచ్ గ్యారీ స్టీడ్ అన్నారు. సియర్స్ వన్డే ట్రై-సిరీస్ లో ఒక మ్యాచ్ ఆడాడు. నేడు పాకిస్థాన్ తో జరగబోయే ఫైనల్ కు దూరం కానున్నాడు. ఫిబ్రవరి 19న పాకిస్థాన్‌తో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ తలపడుతుంది. కరాచీ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇదే గ్రూప్ లో భారత్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. ఈ మెగా టోర్నీకి ఈ మెగా టోర్నీకి న్యూజిలాండ్ పేస్ బౌలింగ్ నే నమ్ముకుంది. ఆసియాలో జరగనున్న ఈ టోర్నీలో ఏకంగా ఐదుగురు ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసింది. నాథన్ స్మిత్ , మాట్ హెన్రీయర్స్, లాక్ హెన్రీయర్స్, లాక్ ఓ రూర్కే,జాకబ్ డఫీ లాంటి పేస్ దళంతో బరిలోకి దిగుతుంది. వీరికి ఆల్ రౌండర్లు కెప్టెన్ సాంట్నర్ తో పాటు మైఖేల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర బంతితో రాణించేందుకు సిద్ధంగా ఉన్నారు.

**న్యూజిలాండ్ జట్టు:**

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, విల్ ఓ'రూర్క్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్, కేన్ విలియంసన్, విల్ యంగ్



సన్నీ లియోన్ ట్రెండింగ్ క్లిక్‌ల అందం

## కింగ్ డమ్ భాగ్యంకి బంపరాఫరే..!



టాలీవుడ్ లో హీరోయిన్స్ కొరత ఏంటన్నది అందరికీ తెలిసిందే. ఒకటి రెండు హిట్లు పడితే చాలు వరుస ఛాన్సులు వస్తాయి. ఐతే ఒక్క ఫ్లాప్ పడితే మాత్రం మళ్లీ ఛాన్స్ లు రావాలంటే చాలా కష్టం. ఐతే ఇప్పుడు ఆ సీన్ మారింది. ఫ్లాపులు వచ్చినా కూడా కొందరికి అవకాశాలు వస్తున్నాయి. ఆ లిస్ట్ లో మొదటి వరుసలో ఉంది ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్స్. బాలీవుడ్ లో సినిమా చేసి ఆ క్రేజ్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది అమ్మడు. మాస్ మహరాజ్ రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన మిస్టర్ బచ్చన్ తో పరిచయమైంది భాగ్య శ్రీ. ఆ సినిమా రిజల్ట్ తేడా కొట్టినా అమ్మడికి తెలుగు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు.

స్టార్ హీరోయిన్ మెటీరియల్ అనిపించిన భాగ్య శ్రీ నెక్స్ట్ రాబోయే సినిమాలతో అదరగొట్టబోతుంది. ప్రస్తుతం అమ్మడు విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమాలో నటిస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజ్ కాగా దానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ కూడా చాలా కసితో ఈ సినిమా చేసినట్టు అర్ధమవుతుంది.

అలాంటి సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. కింగ్ డమ్ ఛాన్స్ అమ్మడికి నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు.గౌతం తిన్ననూరి సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు వెయిట్ ఎక్కువ ఉంటుంది. మళ్లీ రావా సినిమా లవ్ స్టోరీ అందులో ఆకాంక్ష సింగ్ కి మంచి రోల్ ఇచ్చాడు. జెర్సీలో కూడా అంతే.. ఇప్పుడు కింగ్ డమ్ విజయ్ దేవరకొండ కథ అయినా అందులో తప్పకుండా భాగ్య శ్రీకి మంచి ప్రాముఖ్యత ఉన్న రోల్ ఉంటుందని అంటున్నారు. పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్స్ అంటే కేవలం సాంగ్స్ కోసమే అన్నట్టు కాకుండా కథలో భాగం అయ్యేలా ఉండాల్సి ఉంటుంది.కింగ్ డమ్ లో భాగ్య శ్రీ రోల్ ఎలా ఉంటుంది. ఈ సినిమా ఆమె కెరీర్ కు ఎలా హెల్ప్ అవుతుంది అన్నది చూడాలి. ఇక ఈ సినిమాతో పాటుగా దుల్కర్ సల్మాన్ కాంతతో పాటుగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలు అన్నీ వర్క్ అవుట్ అయితే మాత్రం భాగ్య శ్రీ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.



కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్ గ్లో-అప్: విజువల్ స్టైల్ అటెయిర్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com